## 5. నియంత్రణ – సమన్వయ వ్యవస్థ

1. నాడీకణంలోని ఏ భాగాన్ని సామాన్యంగా నాడీపోగు అంటారు? ( )

ఎ. ఎక్సాన్ బి. డెండ్రైట్లు సి. సైటాన్ డి. మైలీన్ తొడుగు

2. ద్విదళ బీజ కలుపు మొక్కలను నాశనం చేయగల రసాయనం ఏది? ( )

ఎ. 1ఎఎ బి. ఎబిఎ సి. 2,4–డి డి. ఎన్ఎఎ

3. అనిషేక ఫలాలు ఏర్పడటానికి ఉపయోగపడే మొక్క హార్మోన్ ఏది? ( )

ఎ. సైటోకైనిన్ బి. జిబ్బరెల్లిన్ సి. అబ్‌సైసిక్ ఆమ్లం డి. ఇథిలీన్

4. మొక్క నుండి త్వరగా ఫలాలు, ఆకులు రాలుటకు ప్రభావం చూపే హార్మోన్ ఏది?( )

ఎ. ఐఏఏ బి. ఎన్ఏఏ సి. ఐబీఏ డి. అబ్‌సైసిక్ ఆమ్లం

5. ఆకుకూరలలో ఆకులు త్వరగా ముదిరిపోకుండా తాజాతా ఉంచుటకు దోహదం చేయు ఫైటో హార్మోన్ ఏది?

ఎ. ఆక్సిన్‌లు బి. సైటో కైనిన్‌లు సి. జిబ్బరెల్లిన్‌లు డి. ఇథిలీన్ ( )

6. పండ్లు త్వరితగతిన పక్వదశకు రావాలంటే తోడ్పడే హార్మోన్ ఏది? ( )

ఎ. ఇథిలీన్ బి. జిబ్బరెల్లిన్ సి. సైటోకైనిన్ డి. అబ్‌సైసిక్‌ఆమ్లం

7. ఈ క్రింది వాటిలో మొక్కల పెరుగుదలను నిరోధించే హార్మోన్ ఏది? ( )

ఎ. జిబ్బరెల్లిన్ బి. సైటోకైనిన్ సి. ఇథిలీన్ డి. అబ్‌సైసిక్ ఆమ్లం

8. ఏ హార్మోన్ లోపం వల్ల డయాబెటిస్ మిల్లిటస్ కలుగుతుంది? ( )

ఎ. ఇన్సులిన్ బి. గ్లుకగాన్ సి. వాసోప్రెసిన్ డి. ఆక్సిటోసిన్

9. ఈ క్రింది వాటిలో ఏది మిశ్రమ గ్రంథి? ( )

ఎ. పీయూష గ్రంథి బి. క్లోమం సి. అధివృక్కగ్రంథి డి. థైరాయిడ్

10. ఏ హార్మోన్ స్రావానికి అయోడిన్ అవసరం ఉంటుంది? ( )

ఎ. వాసోప్రెసిన్ బి. పారాథార్మోన్ సి. ఇన్సులిన్ డి. థైరాక్సిన్

11. నాడీమండలానికి, అంతస్స్రావీ గ్రంథి వ్యవస్థకు వారధిలా పనిచేసే అతిప్రధాన గ్రంథి ఏది? ( )

ఎ. అవటు గ్రంథి బి. అధివృక్క గ్రంథి సి. క్లోమ గ్రంథి డి. పీయూష గ్రంథి

12. స్త్రీలలో పిండప్రతిస్థాపనకు తోడ్పడే హార్మోన్ ఏది? ( )

ఎ. ప్రొజెస్టిరాన్ బి. టెస్టోస్టిరాన్ సి. ప్రొలాక్టిన్ డి. ఈస్ట్రోజెన్

13. డయాబెటిస్ ఇన్సిపిడస్‌లో ఈ క్రింది వానిలో ఏ లక్షణం కనిపిస్తుంది? ( )

ఎ. మూత్రంలో గ్లూకోజ్ బి. గ్లూకోజ్ లేని మూత్రం సి. రక్తంలో అధిక గ్లూకోజ్ డి. రక్తంలో తక్కువ గ్లూకోజ్

14. రక్తంలోని కాల్షియం, ఫాస్ఫేట్‌ల స్థాయిని నియంత్రణం చేసే హార్మోన్ ఏది? ( )

ఎ. ఆక్సీటోసిన్ బి. ప్రొజెస్టిరాన్ సి. పారాథార్మోన్ డి. థైరాక్సిన్

15. స్త్రీలలో ద్వితీయ లైంగిక లక్షణాలు అభివృద్ధి చెందుటకు తోడ్పడే హార్మోన్ ఏది? ( )

ఎ. టెస్టోస్టీరాన్ బి. థైరాక్సిన్ సి. పారాథార్మోన్ డి. ఈస్ట్రోజెన్

16. ఈ క్రింది వాటిలో 'పోరాట పలాయన హార్మోన్'గా పిలిచే హార్మోన్ ఏది? ( )

ఎ. ఎడ్రినలిన్ బి. పారాథార్మోన్ సి. వాసోప్రెసిన్ డి. ఆక్సీటోసిన్

17. ఒక నాడీకణం ఉద్దీపనాలకు గురైనపుడు ఉత్పత్తి అయ్యే విద్యుత్ కరెంటు ఎంత? ( )

ఎ. 5 వోల్టులు బి. 55 వోల్టులు సి. 55 మిల్లీ వోల్టులు డి. 5 మిల్లీ వోల్టులు

18. ఈ క్రింది వ్యాధులలో ఒక దానియందు నాడీ కణాలకు శాశ్వతంగా నష్టం జరుగుతుంది. అది ఏది?( )

ఎ. పోలియో బి. టైఫాయిడ్ సి. తలసేమియా డి. మలేరియా

19. పోలియో వంటి వ్యాధులలో వైరస్ వల్ల నశింపబడే కణాలు ఏవి? ( )

ఎ. ఎరిత్రోసైట్లు బి. ల్యూకోసైట్లు సి. చాలక నాడీ కణాలు డి. జ్ఞాన నాడీ కణాలు

20. నాడీ కణాలకు పోషక పదార్థాలను అందజేసే కణాలు ఏవి? ( )

ఎ. రక్తఫలకికలు బి. గ్లియల్ కణాలు సి. మోనోసైట్లు డి. లింఫోసైట్లు

21. మానవుని పరధీయ నాడీ వ్యవస్థలో మొత్తం నాడుల సంఖ్య ఎంత? ( )

ఎ. 41 జతలు  బి. 42 జతలు  సి. 43 జతలు  డి. 44 జతలు

22. మానవునిలో వెన్నునాడుల సంఖ్య ఎంత? ( )

ఎ. 30 జతలు  బి. 31 జతలు  సి. 32 జతలు  డి. 33 జతలు

23. మానవునిలో మొత్తం కపాలనాడుల సంఖ్య ఎంత? ( )

ఎ. 10 జతలు  బి. 11 జతలు  సి. 12 జతలు  డి. 13 జతలు

24. కపాల నాడులలో వేగస్‌నాడి ఎన్నవది? ( )

ఎ. మొదటిది  బి. ఆరవది  సి. పన్నెండవది  డి. పదవది

25. హృదయ స్పందనలను నియంత్రించే అతి ముఖ్యమైన కపాలనాడీ ఏది? ( )

ఎ. జ్ఞాననాడి  బి. వేగస్ నాడి  సి. మిశ్రమ నాడి  డి. చాలక నాడి

26. శరీరంలో కుడిభాగం చర్యలను నియంత్రించే మస్తిష్కంలోని భాగం ఏది? ( )

ఎ. ఎడమ మస్తిష్కార్ధగోళం  బి. కుడి మస్తిష్కార్ధగోళం

సి. అనుమస్తిష్కం  డి. మస్తిష్క వల్కలం

27. అసంకల్పిత ప్రతీకార చర్యలలో ప్రముఖ పాత్ర వహించే నాడీ వ్యవస్థలోని భాగం ఏది? ( )

ఎ. హైపోథాలమస్  బి. మెదడు కాండం  సి. మస్తిష్కం  డి. వెన్నుపాము

28. జంతురాజ్యంలో అతిక్లిష్టమైన నిర్మాణముగా పేర్కొనబడే శరీర భాగం ఏది? ( )

ఎ. గుండె  బి. కాలేయం  సి. మెదడు  డి. ఊపిరితిత్తులు

29. నిత్యజీవితంలో అనేక సమస్యలను విశ్లేషించడంలో తోడ్పడే మెదడు భాగం ఏది? ( )

ఎ. మజ్జాముఖం  బి. అనుమస్తిష్కం  సి. ద్వారాగోర్ధము  డి. మస్తిష్కం

30. మస్తిష్క వల్కలంలో ఉండే నాడీకణాల సంఖ్య (సుమారుగా) ఎంత? ( )

ఎ. 1.6 బిలియన్  బి. 1.8 బిలియన్  సి. 2.6 బిలియన్  డి. 6.2 బిలియన్

sakshieducation.com

31. ఇవాన్ పావ్‌లోవ్ (రష్యా) కుక్కలపై జరిపిన ప్రయోగాలు ఏవి? ( )

ఎ. నిబంధన సహిత ప్రతిచర్యలు బి. నిబంధన రహిత ప్రతిచర్యలు

సి. పాన్స్ వెరోలి చర్యలు డి. మస్తిష్క మేరుద్రవ చర్యలు

32. మెదడును కప్పి ఉంచే పొరల్లోని అతి లోపలి పొర ఏది? ( )

ఎ. పరాశిక బి. మృద్వి సి. లౌతికళ డి. ప్లూరా

33. మెదడును కప్పి ఉంచే వెలుపలి, మధ్య పొరల మధ్య ఉండే ద్రవం పేరు ఏమిటి? ( )

ఎ. సీరమ్ బి. లింఫ్ సి. ప్లాస్మా డి. మస్తిష్కమేరుద్రవం

34. అనావృష్టి పరిస్థితులలో మొక్కల నుంచి పత్రరంధ్రాలు మూసివేసి, నీటి నష్టాన్ని తగ్గించగలిగే ఫైటోహార్మోన్ ఏది? ( )

ఎ. ఏబీఏ బి. ఐఏఏ సి. ఎన్ఏఏ డి. ఐబీఏ

35. నాడీ వ్యవస్థ యొక్క క్రియాత్మక మరియు నిర్మాణాత్మక ప్రమాణం ఏది? ( )

ఎ. న్యూరాన్ బి. నెఫ్రాన్ సి. హార్మోన్ డి. ఏదీకాదు

36. శరీరంలో రెండవ అతిపెద్ద గ్రంథి ఏది? ( )

ఎ. పిట్యూటరీ బి. థైరాయిడ్ సి. క్లోమం డి. అడ్రినల్

37. మెదడులో అతిపెద్ద భాగం ఏది? ( )

ఎ. అనుమస్తిష్కం బి. హైపోథాలమస్ సి. పాన్స్‌వెరోలి డి. మస్తిష్కం

38. ఒక వ్యక్తి భావోద్వేగాల మీద నియంత్రణ కోల్పోయాడు. అతని మెదడులోని ఏ భాగం పనిచేయటం లేదు?

ఎ. మస్తిష్కం బి. అనుమస్తిష్కం సి. ద్వార గోర్థం డి. పాన్స్ వెరోలి ( )

39. కోపం, బాధ, ఆనందం వంటి భావావేశాలను నియంత్రించే మెదడులోని భాగం ఏది? ( )

ఎ. మస్తిష్కం బి. అనుమస్తిష్కం సి. ద్వార గోర్థం డి. మజ్జాముఖం

40. మానసిక సామర్థ్యాలకు స్థావరం ఏది? ( )

ఎ. మజ్జాముఖం బి. ద్వార గోర్థం సి. మస్తిష్కం డి. అనుమస్తిష్కం

## Answers

1. ఎ 2. సి 3. బి 4. డి 5. బి 6. ఎ 7. డి 8. ఎ 9. బి 10. డి

11. డి 12. ఎ 13. బి 14. సి 15. డి 16. ఎ 17. సి 18. ఎ 19. సి 20. బి

21. సి 22. బి 23. సి 24. డి 25. బి 26. ఎ 27. డి 28. సి 29. డి 30. సి

31. ఎ 32. ఎ 33. బి 34. డి 35. ఎ 36. సి 37. డి 38. బి 39. సి 40. సి

sakshieducation.com

# Bit Questions

1. ఇటీవల శాస్త్రవేత్తలు గుర్తించిన నాడీ వ్యవస్థ ఏది?

   – జీర్ణనాడీ వ్యవస్థ

2. 'హార్మోన్' అనే పదాన్ని వాడినది ఎవరు?

   – స్టార్లింగ్ (1905)

3. మొక్కల పెరుగుదలకు అవసరమైన ఆక్సిన్లను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?

   – ఎఫ్ డబ్ల్యూ వెంట్ (1926)

4. 'అత్తపత్తి' యొక్క శాస్త్రీయ నామం?

   – మైమోసా పూడికా

5. లాంగర్ హాన్స్ పుటికలను గుర్తించిన శాస్త్రవేత్త ఎవరు?

   – పాల్ లాంగర్ హాన్స్ (1868)

6. ద్విదళ బీజ కలుపు మొక్కలను నివారించే 2,4 –డి రసాయనం యొక్క సంక్షిప్త రూపం?

   – 2,4– డి డైక్లోరో ఫీనాక్సీ ఎసిటిక్ ఆసిడ్

7. ఓట్ యొక్క శాస్త్రీయనామం ఏమిటి?

   – అవెనా సటైవా

8. విభజన చెందే శక్తి లోపించిన కణాలు ఏవి?

   – నాడీకణాలు

9. మనం తీసుకునే మొత్తం ఆక్సిజన్‌లో మెదడు ఎంత వరకు వినియోగించుకుంటుంది?

   – 20 శాతం

10. 1990–2000 దశాబ్దాన్ని ఏ యుగంగా పరిగణిస్తారు?

    – మెదడు దశాబ్దం

11. మానవుని మెదడు బరువు ఎంత?

– 400 గ్రా. (సుమారు)

12. వేడి, ఆకలి దప్పికలను నియంత్రించు కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి?

– హైపోథాలమస్

13. ఎడ్రినలిన్ హార్మోన్ అధివృక్క గ్రంథిలో ఏ భాగం నుంచి ఉత్పత్తి అవుతుంది?

– దవ్వ భాగం నుంచి

14. గర్భిణీ స్త్రీలలో పురిటి నొప్పులు కలిగించు హార్మోన్ ఏది?

– ఆక్సీటోసిన్

15. బాలింతలలో క్షీరోత్పత్తిని ప్రేరేపించే హార్మోన్ ఏది?

– ప్రొలాక్టిన్

16. గ్లూకోజ్‌ను గ్లైకోజన్‌గా మార్చే హార్మోన్ ఏది?

– ఇన్సులిన్

17. మానసిక ఉద్రేకాలను నియంత్రించే హార్మోన్ ఏది?

– ఎడ్రినలిన్

18. రెండు నాడీకణాలు కలిసే భాగాన్ని ఏమంటారు?

– సినాప్స్ (నాడీ కణసంధి)

19. మానవ శరీరంలో రెండవ మెదడుగా గుర్తించే భాగము ఏది?

– జీర్ణనాడీ వ్యవస్థ

20. అత్తపత్తిలో ఆకులు ముడుచుకోవడాన్ని (అనువర్తనం) ఏమని పిలుస్తారు?

– స్పర్శానువర్తనం

21. కాంతి అనువర్తనం చూపే మొక్కలు ఏవి?

– పొద్దుతిరుగుడు, తీగజాతి మొక్కలు

22. మన నాడీ వ్యవస్థలో నాడీ కణాల సంఖ్య ఎంత?

– సుమారు 10 బిలియన్లు

23. దేహంలోని వివిధ భాగాల నుంచి ప్రచోదనాలను కేంద్రనాడీ వ్యవస్థకు చేరవేసే నాడులు ఏవి?

– జ్ఞాననాడులు

24. వెన్నుపాము యొక్క ప్రాముఖ్యతపై పరిశోధనలు చేసిన శాస్త్రవేత్త ఎవరు?

– లియోనార్డో డావిన్సీ

25. మొత్తం శరీర బరువులో మెదడు బరువు ఎంత?

– 2 శాతం సుమారుగా

26. పూర్తి చేతనావస్థలో ఉండి కూడా కొన్ని చర్యలను నియంత్రించలేము. ఇలాంటి చర్యలను ఏమంటారు?

– అనియంత్రిత చర్యలు

27. పుట్టుకతోటి వారసత్వంగా సంక్రమించే ప్రతిచర్యలు ఏవి?

– నిబంధన రహిత ప్రతిచర్యలు

28. నాడీకణంలో జరిగే అన్ని సంశ్లేషణ చర్యలు దేనిలో జరుగుతాయి?

– సైటాన్ (కణదేహం)

29. శరీరంలో ఏ హార్మోన్ సోడియం, నీరు పునః శోషణంలో తోడ్పడుతుంది?

– ఆల్డో స్టీరాన్

30. పురుష లైంగిక హార్మోన్ ఏది?

– టెస్టోస్టీరాన్

sakshieducation.com

31. మొక్కలలో పెరుగుదల పదార్థాలుంటాయని మొదటిసారిగా ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?

– చార్లెస్ డార్విన్

32. మొక్కలలో అగ్రాధిక్యం కలిగించే కారకము ఏది?

– ఆక్సీన్

33. ఆకుల వయోవృద్ధిని ఆలస్యం చేసే గుణం ఏ హార్మోన్‌లో ఉంది?

– సైటోకైనిన్

34. ఇన్సులిన్ హార్మోన్‌ను గుర్తించిన శాస్త్రవేత్త ఎవరు?

– పాల్ లాంగర్ హాన్స్ (1912)

35. చీకటిలోకి వెళ్లే మెల్లమెల్లగా వస్తువులు కనబడతాయి. కంటిపాపపై కాంతి ప్రభావం ఉండటం ఏ రకమైన నాడీ వ్యవస్థకు సంబంధించినది?

– స్వయం చోధిత నాడీ వ్యవస్థ

sakshieducation.com